

మాట్లాడుతున్న ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు



మాట్లాడుతున్న ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి



ఒంగోలు నియోజకవర్గ సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి



సంతనూతలపాడు నియోజకవర్గ సమీక్ష సమావేశానికి హాజరైన వైఎస్సార్ సీపీ నాయకులు,కార్యకర్తలు



ఒంగోలు నియోజకవర్గ సమీక్ష సమావేశానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు

క్లుప్తంగా

విజయసాయిరెడ్డికి సత్కారం



విజయ సాయిరెడ్డిని సత్కరిస్తున్న నేతలు

నాగులుప్పలపాడు: రాజ్యసభ సభ్యుడు, వైఎస్సార్ సీపీ ప్రకాశం జిల్లా రీజినల్ కో– ఆర్డినేటర్ విజయసాయిరెడ్డి ప్రకాశం జిల్లా సమావేశానికి విచ్చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఒంగోలులోని జ్యోతి ప్లాజాలో నాగులుప్పలపాడు ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ యాదాల రత్నభారతి, అశోక్ ప్రత్యేకంగా కలిసి బొకేతో పాటు శాలువా కప్పి సత్కరించారు.

బీజేపీ తప్పుడు ప్రచారాలు నమ్మవద్దు



మహాసభల్లో ప్రసంగిస్తున్న సుబ్రమణ్యం

ఒంగోలు టౌన్: తప్పుడు ప్రచారాలతో దేశ ప్రజలను బీజేపీ ప్రభుత్వ తప్పుదోవ పట్టిస్తోందని అఖిల భారత అభ్యుదయ వేదిక గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.బాలసుబ్రమణ్యం విమర్శించారు. ఏఐపీఎఫ్ ప్రకాశం జిల్లా 3వ మహాసభలు స్థానిక మల్లయ్య లింగం భవనంలో మంగళవారం జరిగాయి. సభకు జిల్లా అధ్యక్షుడు నూనె జగన్మోహనరావు అధ్యక్షత వహించారు. దేశం–నేటి వ్యవస్థ అనే అంశంపై సుబ్రహ్మణ్యం ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో 10 శాతం ఉన్న జీడీపీ, బీజేపీ వచ్చిన తరువాత 5 శాతానికి ఎగబాకిందని, దేశం ఎంతో ప్రగతి పథంలో పయనిస్తుందని తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను మోసగించే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. వాస్తవానికి దేశ ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని, ప్రజలు వాస్తవం గ్రహించి బుద్ధి చేప్పే రోజులు ఎంతో దూరంలో లేవని చెప్పారు. ప్రజల ఆస్తులను కారుచౌకగా కార్పొరేట్లకు విక్రయిస్తున్నారని విశ్రాంత ఉపాధ్యాయుడు ఎంపీ కృష్ణయ్య మండిపడ్డారు. పీకే రాజేశ్వరరావు, ఎం.బ్రహ్మానందం, ఏఐపీఎఫ్ నాయకులు మహాలక్ష్మి, రాజేశ్వరి, జి.పిచ్చయ్య, కొత్తకోట వెంకటేశ్వర్లు, సయ్యద్ సర్దార్, పీవీఆర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు. అనంతరం 16 మందితో నూతన కమిటీ ఏర్పాటు చేశారు.

బాలికల హైస్కూల్ విద్యార్థినుల సత్తా



చీమకుర్తి జెడ్పీ గరల్స్ హైస్కూలు బాలికలు, పీడీ స్వరూపావాణి

చీమకుర్తి: మండల స్థాయిలో జరిగిన స్కూలు గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో చీమకుర్తి జిల్లాపరిషత్ బాలికల హైస్కూలుకు చెందిన 11 మంది బాలికలు సత్తా చాటారు. మంగళవారం బండ్లమూడి జిల్లాపరిషత్ హైస్కూలులో నిర్వహించిన స్కూలు గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో చీమకుర్తి నుంచి పాల్గొన్న బాలికలు త్రోబాల్, బాల్‌బాడ్మింటన్, కబడ్డీలో పాల్గొన్నారు. నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికైన వారిలో త్రోబాల్, బాల్‌బాడ్మింటన్, కబడ్డీ పోటీల్లో చాందిని, దీవెన, స్నేహ, పవిత్ర, ప్రియాంక, కీర్తన, కావ్య, శృతి, సంధ్య, గ్రేస్, అమృత ఉన్నారు. వారిని తీర్చిదిద్దటంలో పీడీ స్వరూపావాణి కృషి చేసి పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చినందుకు చీమకుర్తి జిల్లాపరిషత్ గరల్స్ హైస్కూలు హెచ్ఎం వీరాస్వామి, టీచర్లు అభినందించారు.

క్విస్ అధ్యాపకునికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



అవార్డును అందుకుంటున్న డాక్టర్ చంద్రశేఖర్

ఒంగోలు: సౌత్ ఇండియా ఐకానిక్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్థానిక క్విస్ ఇంజినీరింగ్ కాలేజీ అధ్యాపకుడు డాక్టర్ కె.చంద్రశేఖర్‌కు లభించింది. మెకానికల్ విభాగంలో అధ్యాపకునిగా పనిచేస్తున్న ఆయనకు తాజాగా గుంటూరులో జరిగిన పీటీఎల్ఎఫ్, ఏపీపీటీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అందుకున్నారు. క్విస్ కాలేజీ యాజమాన్యం నిడమానూరి సూర్య కళ్యాణ చక్రవర్తి, వైస్ చైర్మన్ గాయత్రీదేవి, ప్రిన్సిపాల్ హనుమంతరావు మంగళవారం కాలేజీలో జరిగిన కార్యక్రమంలో అభినందించారు.

15 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే

మద్దిపాడు: మండలంలోని ప్రతి సచివాలయ పరిధిలో 15వ తేదీ నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి డాక్టర్ బి. జగదీష్ తెలిపారు. 29వ తేదీ లోపు పూర్తి సర్వే నిర్వహించాలని, 30 నుంచి మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామని తెలిపారు.

రుణాలు సద్వినియోగం చేసుకోండి

మద్దిపాడు: సహకార బ్యాంక్ ఇచ్చే రుణాలను సద్వినియోగం చేసుకుని పాడి రైతులు లబ్ధి పొందాలని ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం మండలంలోని ఇనమనమెళ్లూరులో జగనన్న పాల వెల్లువ కార్యక్రమంలో భాగంగా అమూల్‌కు పాలు పోస్తున్న పాడి రైతులకు సహకార బ్యాంక్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బ్యాంక్ సహకారంతో జగనన్న పాల వెల్లువ పథకం ద్వారా పాడి రైతులకు లబ్ధి చేకూరుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ అమూల్ సంస్థకు పాలు పోసి లబ్ధి పొందాల్సిందిగా కోరారు. సహకార బ్యాంక్ రూట్ ఆఫీసర్ వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ తమ బ్యాంక్ ద్వారా జగనన్న పాల వెల్లువ పథకంలో పాలు పోసే పాడి రైతులకు కనిష్టంగా 40 వేల రూపాయల నుంచి గరిష్టంగా 1,60,000 రూపాయల వరకు 65 పైసల వడ్డీపై రుణాలు ఇస్తామని, కొత్తగా పశువులను కొనుగోలు చేయడానికి ఉత్సాహవంతులు ముందుకు వస్తే వారికి లక్ష రూపాయల వరకు రుణం మంజూరు చేస్తామని తెలిపారు. వడ్డీలో మూడు శాతం పాడి రైతులకు వెనక్కు చెల్లిస్తామన్నారు. పశుసంవర్ధక శాఖ ఏడీ కె. సుగన్యరావు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ మాధవి, సర్పంచ్ ఏడుకొండలు, ఏపీఎంనరేంద్ర జేవీఓ కోటేశ్వరరావు ఏహెచ్ఏ, పాడిరైతులు పాల్గొన్నారు.



మాట్లాతున్న సహకార బ్యాంక్ రూట్ ఆఫీసర్‌తో ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, అధికారులు

అమూల్ డైరీతో లాభాలు

ఒంగోలు రూరల్: జిల్లాలో ప్రైవేటు డైరీల కంటే అమూల్ డైరీలు పశుపోషకులను ఆర్థికంగా ప్రోత్సహిస్తున్నాయని ఒంగోలు ఎంపీడీవో పి.అజిత అన్నారు. మంగళవారం సర్వేరెడ్డి పాలెంలో పశుపోషకులు, మహిళా రైతుల ప్రత్యేక సమావేశం జరిగింది. మండల పశు వైద్యాధికారి డాక్టర్ భూపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ ప్రైవేటు డైరీల కంటే ప్రభుత్వ రంగంలో ఉన్న అమూల్ డైరీలు పశుపోషకులకు అధిక ధర చెల్లిస్తోందని, అలాగే పీడీసీసీ బ్యాంకు, డీఆర్‌డీఏ శాఖ ప్రోత్సాహం అందిస్తున్న నేపథ్యంలో అమూల్ డైరీలకే పాలు చేర్చాల్సిందిగా కోరారు. అమూల్ రూట్ ఇన్‌చార్జ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పశుపోషకులకు స్వల్పకాలిక రుణం పీడీసీసీ బ్యాంకు ద్వారా 40 వేల నుంచి లక్షా అరవైవేల రూపాయల వరకు 7 శాతం వడ్డీతో అందజేస్తుందన్నారు. ఈ రుణాన్ని సకాలంలో చెల్లిస్తే 3 శాతం వడ్డీని తిరిగి బ్యాంకు నుంచి వస్తుందన్నారు. దీర్ఘకాలిక రుణం రూ. 90 వేల నుంచి లక్షా పదివేల వరకు అర్హులైన వారు ఎంత మంది ఉంటే అంతమందికి కోఆపరేటివ్ బ్యాంకు రుణంగా ఇచ్చేందుకు సిద్ధంగా ఉందన్నారు. మండల పశుసంవర్ధకశాఖ అధికారి పాల ఉత్పత్తి పెంచి పశుపోషకులకు లాభాల దిశగా పయనించేందుకు జిల్లా పశుసంవర్ధకశాఖ ద్వారా 70 శాతం సబ్సిడీతో పాల ఉత్పత్తి పెంచేందుకు పశుగ్రాస విత్తనాలు అందజేస్తామని 60 శాతం సబ్సిడీతో దాణామృతం పశుపోషకులకు సబ్సిడీపై అందజేయనున్నట్లు మండల పశు వైద్యాధికారి తెలిపారు. 1 లీటరు పాలకు బోనస్సుగా 50 పైసలు ఇన్‌టెన్సివ్ ఇస్తామని, అమూల్ పాల కేంద్రానికి 200 లీటర్లకు పైగా వినియోగదారులు అందజేస్తే 1 లీటరుకు వచ్చి రూ.2.25 పైసలు అదనంగా ఇస్తామని భూపాల్‌రెడ్డి తెలిపారు. పీడీసీసీ బ్యాంకు మేనేజర్ హబీబా మాట్లాడుతూ జిల్లా కోఆపరేటివ్ బ్యాంకు పశుపోషకులకు, పాడిరైతులకు రుణాలిచ్చేందుకు సిద్ధగా ఉందన్నారు. డీఆర్‌డీఏ ఏపీఎం గోపినాథ్ మాట్లాడుతూ రుణాలిచ్చే విధానాన్ని మహిళా రైతులకు వివరించారు. సీనియర్ వైఎస్సార్ సీపీ నాయకుడు ఆదిశేషయ్య మాట్లాడుతూ జిల్లాలో అమూల్ డైరీ ప్రోత్సహించాలని పాడి రైతులు, పశుపోషకులు అమూల్ కేంద్రాలకు సేకరించిన పాలను డైరీకి చేర్చి మంచి లాభాలను పొందాలని కోరారు.



మాట్లాడుతున్న ఒంగోలు ఎంపీడీవో పి.అజిత



పాల్గొన్న మహిళా రైతులు

ఉత్సాహంగా జేసీ వారోత్సవ పోటీలు



చదరంగం పోటీల్లో విద్యార్థులు



పోటీలను ప్రారంభిస్తున్న ఉప విద్యాశాఖ అధికారి జె.అనితరోజ్‌రాణి

ఒంగోలు: జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పలు కార్యక్రమాలు జేసీస్ అధ్యక్షుడు పులి రామాంజనేయులు ఆధ్వర్యంలో జరిగాయి. ఉదయం స్థానిక ఫ్రీడమ్ బర్డ్ పాఠశాలలో హోమ్ గార్డెనింగ్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. కల్యాణ మండపంలో విద్యార్థులకు చదరంగం పోటీలు నిర్వహించారు. జూనియర్, సీనియర్ విభాగాల ఆధ్వర్యంలో జరిగాయి. అనంతరం స్థానిక శ్రీహర్షిణి డిగ్రీ కాలేజీలో ట్రైనర్ రాధాకృష్ణ ఆధ్వర్యంలో సే నోటు డ్రగ్స్ అనే కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. డ్రగ్స్ మహమ్మారి యువత జీవితాలను ఎలా చిన్నాభిన్నం చేస్తుంది, దాని బారి నుంచి పడకుండా తమను తాము కాపాడుకోవడంతో పాటు సమాజంలో ఎలా మసలుకోవాలి, స్నేహితులు వాటి బారినపడకుండా ఎలాంటి విధానాలను పాటించాలనే దానిపై అవగాహన కల్పించారు. అనంతరం పలు పాఠశాలలు, కాలేజీలలో ఆహారాన్ని వృథా చేయరాదంటూ విద్యార్థులకు అర్థమయ్యేరీతిలో వివరించారు. తిన్న కంచాలను శుభ్రం చేయడం అనే అంశంపై పోటీలు నిర్వహించారు. అంత్యాక్షరి, పాశ్చాత్య నృత్య పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ విద్యార్థుల్లో మానసిక ఉత్సాహాన్ని నింపే కార్యక్రమంలో భాగంగా జేసీస్ అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని, వాటితోపాటు సమాజంలో మంచి –చెడు అనే అంశాలపై కూడా చైతన్యం తీసుకు వస్తున్నట్లు పేర్కొన్నారు. వారోత్సవాల ప్రాజెక్టు చైర్మన్ జాహ్నవీ జనార్దన్, ఆత్మీయ బ్రహ్మయ్య, నాయుడు మాల్యాద్రి, సోమినేని సురేష్, కసిబిసి నాగేశ్వరరావు, లిఖిత, శివకోటిరెడ్డి, పార్థసారథి పర్యవేక్షించారు.

క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాలి

ఒంగోలు: ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ క్రీడల్లో పాల్గొనాలని ఉప విద్యాశాఖ అధికారి జె.అనిత రోజ్ రాణి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పీవీఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మండల స్థాయి క్రీడాపోటీలను ప్రారంభించారు. విద్యార్థులకు అసౌకర్యం లేకుండా క్రమశిక్షణతో పోటీల్లో పాల్గొనేలా పీఈటీలు చర్యలు చేపట్టాలన్నారు. ఒంగోలు మండల విద్యాశాఖ అధికారి టి.కిషోర్‌బాబు మాట్లాడుతూ రెండు రోజులపాటు జరిగే 9 రకాల ఆటల పోటీల్లో పిల్లలు ఉత్సాహంతో పాల్గొనాలని, క్రీడాసామర్థ్యాలను పరిశీలించి మండల స్థాయిలో మంచి టీములను ఎంపిక చేయాలన్నారు. అనంతరం త్రోబాల్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ , యోగ, టెన్నికాయిట్, బాల్ బ్యాడ్మింటన్, షటిల్ పోటీలు నిర్వహించారు. బుధవారం అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించనున్నట్లు ఎస్‌జీఎఫ్ మండల కోఆర్డినేటర్ కె.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 సరస్వతి, పాఠశాల హెచ్ఎం రాధిక, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి కె.వనజ, పీఈటీలు హజీరాబేగం, సోమినేని సురేష్, ప్రసాద్, రామాంజనేయులు, బిన్నీ, నరేష్, అపెక్స్ వినోద్ పర్యవేక్షించారు.

ఆర్థికంగా ఎదగడానికి రుణ సదుపాయం

ఈతముక్కల (కొత్తపట్నం): పాడి రైతులు ఆర్థికంగా ఎదగడానికి బ్యాంక్‌ల ద్వారా రుణాలు మంజూరు చేస్తామని ఒంగోలు పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకులు డాక్టర్ రమేష్ బాబు అన్నారు. స్థానిక పశువైద్యశాల ఆవరణలో మంగళవారం నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ కింద పాడి రైతులకు రుణాల మంజూరుపై అవగాహన సదస్సు నిర్వహించారు. పీడీసీసీ బ్యాంక్ ద్వారా పాల రైతులకు రుణాలు మంజూరు చేస్తామన్నారు. బ్యాంక్ లోను తీసుకున్న రైతులు అమూల్ పాల కేంద్రాల్లోనే పాలు పోయాలని సూచించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న రెండు రకాలు లోన్లు ఇస్తామన్నారు. లాంగ్‌టర్మ్ లోన్లు కింద గేదెలు కొనుగోలుకు ఇవ్వటం, మరో రకం తక్కువ సమయంలో లోన్లు ఇస్తామన్నారు. లోను కావాల్సిన వారు సిబిల్ బాగుండాలన్నారు. గేదెలకు అవసరమైన గడ్డి, షెడ్‌కు కూడా రుణ సౌకర్యం ఉందన్నారు. 50 మంది రైతులు రుణం కోసం దఖాస్తు పెట్టుకున్నారన్నారు. రూట్ ఇన్‌చార్జి బాలబ్రహ్మం, పశువైద్యాధికారి టి.అనూష, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ కె.సుశీల, వెలుగు ఏపీఎం షేక్ రజియా సుల్తాన్ బేగం, బండారు వెంకటసుబ్బారావు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న రమేష్‌బాబు

నంది స్క్రూటినీ నాటకం ప్రదర్శన

ఒంగోలు మెట్రో: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించబోతున్న నంది నాటకోత్సవాల్లో భాగంగా పౌరాణిక పద్య నాటకాల ప్రాథమిక పరిశీలన (స్క్రూటినీ) నిమిత్తం నాటకాన్ని ప్రదర్శించారు. ఒంగోలులో సీవీఎన్ రీడింగ్ ఆవరణలో మంగళవారం శ్రీ సాయి సరస్వతి నాట్యమండలి ఒంగోలు వారిచే 'విశ్వనాథ విజయం' పద్య నాటకాన్ని తొలుత ప్రదర్శించారు. నాటక రచయిత శారద ప్రసన్న కాగా, కనుమాల రాఘవులు దర్శకత్వం వహించారు. సంగీతం కె. రాఘవు అందించారు.



పాత్రధారి కల్యాణిని సన్మానిస్తున్న న్యాయనిర్ణేతలు

రోడ్లు, కాలువలు పరిశుభ్రంగా ఉండాలి



పనులను పరిశీలిస్తున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

ఒంగోలు సబర్బన్: నగరంలోని రోడ్లు, మురుగు కాలువలు పరిశుభ్రంగా ఉంచాలని నగర కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు ఆదేశించారు. మంగళవారం ఒంగోలు నగరంలోని పలు ప్రాంతాల్లో పనులను పరిశీలించారు. పిచ్చి మొక్కలు తొలగించనందుకు శానిటరీ మేస్త్రీపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

మహిళా పాడి రైతులకు రుణాలు

● పశుసంవర్ధకశాఖ ఏడీ డాక్టర్ రవికుమార్

కొండపి(సింగరాయకొండ): రైతు భరోసా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన అమూల్ పాల కేంద్రాల్లో పాలు పోసే ప్రతి మహిళా పాడి రైతుకు జగనన్న పాల వెల్లువ కార్యక్రమంలో భాగంగా రుణ సౌకర్యం కల్పిస్తున్నట్లు పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రవికుమార్ పేర్కొన్నారు. కొండపి మండల కేంద్రంలోని ఆర్బీకేలో మంగళవారం మహిళా పాడి రైతులకు రుణమేళా కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ.. పాడి పశువుల కొనుగోలుకు రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు, పాడి పశువుల మేపు ఖర్చులకు ఒక్కో గేదెకు రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు గరిష్టంగా రూ.1.50 లక్షల వరకు రుణంగా ఇవ్వనున్నట్లు వివరించారు. కె.ఉప్పలపాడు పశువైద్యాధికారి బి.పేరయ్య, డీఆర్‌డీఏ అధికారులు పాల్గొన్నారు.



కొండపిలో జగనన్న పాలవెల్లువ రుణమేళాలో పాల్గొన్న అధికారులు

మండల మహాసభలు నేడు

ఒంగోలు రూరల్: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఒంగోలు మండల మహాసభలు బుధవారం జి.జీవరత్నం స్థానిక స్థూపం వద్ద కరవదిలో ఘనంగా ప్రారంభం కానున్నాయని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జి.రవి తెలిపారు. మహాసభలను జిల్లా అధ్యక్షుడు ఎస్‌బీ మౌలాలి, జిల్లా అధ్యక్షుడు ప్రారంభించనున్నారని, ఉపన్యాసకులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రావు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డె హనుమారెడ్డి, అఖిలభారత విద్యార్థి సమాఖ్య జిల్ల ప్రధాన కార్యదర్శి సి.హెచ్.లక్ష్మనరెడ్డి ప్రసంగించనున్నట్లు జిల్లా కార్యదర్శి జి.రవి తెలిపారు. వివరాలకు 7095863125 నంబరును సంప్రదించాల్సిందిగా కోరారు.

మార్పు పోలింగ్ కేంద్రాల గుర్తింపు

ఒంగోలు అర్బన్: నియోజవర్గంలోని ఒంగోలు నగరం, రూరల్‌తో పాటు కొత్తపట్నం మండలంలో మొత్తం 20 పోలింగ్ కేంద్రాలు మార్చాల్సిన అవసరం ఉన్నట్లు గుర్తించినట్లు ఆర్‌డీఓ విశ్వేశ్వరరావు తెలిపారు. మంగళవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల పరిశీలన తర్వాత మార్పులపై చర్చించారు. 1400 ఓట్లు దాటిన పోలింగ్ కేంద్రాలు, సంబంధిత భవనాలు తొలగించడంతో మార్చాలని గుర్తించినట్లు తెలిపారు. వాటి స్థానంలో కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుపై కసరత్తు చేస్తున్నామని ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఓఎంసీ ఏసీపీ వెంకటేశ్వర్లు, టీపీఓ శివప్రసాద్, ఎంపీడీఓ అజిత, ఎలక్షన్ డీటీ రఫీ, ఆలేఖ్య, వైఎస్సార్ సీపీ ప్రతినిధి దామరాజు క్రాంతికుమార్, ఇతర పార్టీల ప్రతినిధులు స్వరూప్, రాజశేఖర్, ఎస్.రసూల్ పాల్గొన్నారు.



సమావేశం నిర్వహిస్తున్న ఆర్‌డీఓ విశ్వేశ్వరరావు

ఉత్సాహంగా ఆటల పోటీలు



పోటీలను ప్రారంభిస్తున్న ఎంఈఓ పెద్దిరాజు



పీసీపల్లిలో కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

హనుమంతునిపాడు: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో మంగళవారం అండర్ 14, 17 అండర్ క్రీడా పోటీలను మండల స్థాయి పోటీలు ఎంఈఓ జి.పెద్దిరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో నిర్వహించే పోటీల్లో బాల బాలికలు ప్రతిభ చూపాలన్నారు. మండల స్థాయిలో గెలిచిన జట్లను నియోజకవర్గస్థాయి పోటీలకు పంపిస్తామన్నారు. అండర్-14, 17 విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, త్రోబాల్, బాల్ బ్యాడ్మింటన్, యోగా, అథ్లెటిక్స్, రింగ్‌బాల్, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. పీడీ షేక్ జిలానీ, కాంప్లెక్స్ చైర్మన్ జీవీ సురేష్‌బాబు, అసిస్టెంట్ హెచ్ఎం బొప్పరాజు సుబ్బారావు, ఉపాధ్యాయులు, పీఈటీలు పాల్గొన్నారు.

పీసీపల్లి: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఏపీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో ఆటల పోటీలు ప్రారంభమయ్యాయి. తొలిరోజు 300 మంది క్రీడాకారులు క్రీడల్లో పాల్గొన్నారు. కబడ్డీ, ఖోఖో, టెన్నికాయిడ్ పోటీలు నిర్వహించారు. మండల స్థాయిలో జరిగిన క్రీడల్లో గెలుపొందిన విజేతలను నియోజకవర్గ స్థాయి క్రీడలకు ఎంపిక చేస్తామని తెలిపారు.

వలంటీర్ల నియామకానికి నోటిఫికేషన్

నాగులుప్పలపాడు: మండల పరిధిలోని ఖాళీగా ఉన్న వలంటీర్ల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఎంపీడీవో జయమణి తెలిపారు. చవలపాలెం-1, కనపర్తి-1, తిమ్మసముద్రం -2, ఒమ్మెవరం -2 మొత్తం 6 ఖాళీలను పూర్తి చేయనున్నట్లు తెలిపారు.

పూసా హైడ్రోజల్‌పై రైతులకు అవగాహన

జరుగుమల్లి: బెట్ట పరిస్థితులను తట్టుకుని మొక్కకు అవసరమైన తేమ పోషకాలను అందించే పూసా హైడ్రోజల్‌పై మండలంలోని ఎడ్లూరపాడు గ్రామంలో ఆత్మ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అధికారులు మంగళవారం అవగాహన కల్పించారు. రావి లింగప్పనాయుడు సాగు చేస్తున్న మిరప తోటలో ప్రయోగాత్మకంగా పూసా హైడ్రోజల్‌ను పశువుల ఎరువుతో కలిపివేశారు. పూసా హైడ్రోజల్ ప్రయోజనాలను వివరించారు. వ్యవసాయాధికారి డి.యుగంధరరెడ్డి, ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ అన్నపూర్ణ, సర్పంచి రావి శ్రీనివాసరావు, వ్యవసాయాధికారిణులు శైలజ, శేషమ్మ, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

వృద్ధురాలికి వితరణ

కొత్తపట్నం: పక్షవాతంతో బాధపడుతున్న ఓ వృద్ధురాలికి మదర్ థెరీసా హెల్పింగ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్థిక సహాయం చేశారు. ఒంగోలు ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటున్న కోటేశ్వరమ్మ పక్షవాతంతో మంచానికే పరిమితమై, హాస్పిటల్‌కు వెళ్లడానికి నగదులేక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. అల్లూరు గ్రామానికి చెంది మదర్ థెరీసా టీం సభ్యుల దృష్టికి వచ్చింది. సభ్యులు మద్దిపాడు మండలం, మల్లవరం గ్రామానికి చెందిన వారు. కాగా వేల్పుల సుబ్బులమ్మ మొదటి వర్థంతి సందర్భంగా మనమడు జానికి రామ్ రూ. 2 వేలు ఆర్థిక సహాయం చేశాడు. హెల్పింగ్ టీం సభ్యులు ఆర్గనైజర్ డి.కేశవ, ఎం.రాజ్‌కుమార్, బి.డానియల్, ఎం.ప్రసాద్, ఎం.ప్రేమ్ కుమార్, పండు, సీహెచ్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం చేస్తున్న హెల్పింగ్ ఆర్గనైజేషన్ టీం సభ్యులు

ఎంపీడీఓగా సుకుమార్ బాధ్యతల స్వీకరణ

వెలిగండ్ల: ఎంపీడీఓగా తాతపూడి సుకుమార్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గుంటూరు జిల్లా నుంచి పదోన్నతిపై వెలిగండ్ల ఎంపీడీఓగా సీహెచ్ రామచంద్రరావు సోమవారం విధుల్లో చేరారు. అయితే సీహెచ్ రామచంద్రారావును సీఎస్‌పురం ఎంపీడీఓగా ఎఫ్ఏసీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ కావడంతో వెలిగండ్ల ఎంపీడీఓగా టి.సుకుమార్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వెలిగండ్ల సర్పంచ్ టి. సురేష్‌బాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పవన్‌కుమార్, టీపీ మనోహర్, సీనియర్ అసిస్టెంట్ షేక్ ఖాదర్‌బాషా, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు ఎంపీడీఓను అభినందించారు.